పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలురు వసతి గృహములో ఉచిత వైద్యశిభిరం



**పలమనేరు జూలై 16,(పెన్ పవర్):**పలమనేరు రూరల్ కొలమాసనపల్లిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలురు వసతి గృహములో ఉచిత వైద్యశిభిరంను స్థానిక కొలమాసనపల్లి ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యులుచే మంగళవారం నిర్వహించడం జరిగింది.ఇందులో
మొత్తం 64 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత,పౌష్టిక ఆహారలోపం,సీజనల్ వ్యాధులు,మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.అనంతరం హాస్టల్ ఆవరణంలో మొక్కలు నాటడమైనది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.అనౌక్య, వార్డెన్ శీనప్ప, ఎ.యన్.యం అంజలీదేవి,ఆశా వర్కర్స్ మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం కల్పించాలి పులి శ్రీకాంత్



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి, జూలై 16:**నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అస్వస్థత గురైన , పాఠశాలను సందర్శించి మన జిల్లా జాయింట్ కలెక్టర్ కి అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం కల్పించవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది . విద్యార్థులకు మెరుగైన వైద్యంతో పాటు కలుషితం లేని నీరు తాజా కూరగాయలు తాజా మాంసాహారాలు మరియు విద్యార్థులు చదువుకునే దానికి లైటింగ్ సౌకర్యం పడుకునే దానికి బెడ్లు, నిలువ చేసిన ఆహార పదార్థాలు పిల్లలకు ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత వార్డెన్ మీద ఉన్నదని తెలియజేశాము..నాయుడుపేట ఏరియా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విద్యార్థుల తో మాట్లాడి వాళ్లకి ధైర్యాన్ని, మేమున్నాము అని భరోసా ఇచ్చి,ఇక మీద ఎలాంటి సమస్యలు ఉన్న వారి తల్లిదండ్రుల దృష్టికి వెంటనే అధికారులు దృష్టికి మరియు జై భీమ్ ఆర్మీ దృష్టికి తీసుకురావలసిందిగా తెలియజేశాము.. ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలను గురుకులంలో చదువు కొనసాగించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు వారికి మనోధైర్యాన్ని కలిగించి పిల్లలు చదువు దృష్టిలో పెట్టుకుని వారిని మరల అదే గురుకులం కు పంపాలని ధైర్యాన్ని ఇచ్చి , పేద పిల్లల పట్ల అధికారులు బాధ్యత రహితంగా నడుచుకుంటున్నారు అనేదానికి ఇది ఒక నిదర్శనం ఇకనైనా అన్ని గురుకులంలో పనిచేసే ఉపాధ్యాయులు మరియు హాస్టల్ వార్డెన్లు తమ ప్రవర్తనలో మార్పు లేకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్ష లు చేపడతామని హెచ్చరి స్తున్నాము... ఈ ఘటనకు కారకులైన వార్డెన్ కు ఎప్పటికీ పోస్టింగ్ ఇవ్వకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని జై భీమ్ ఆర్మీ తరఫున డిమాండ్ చేస్తున్నాము.. ఈ కార్యక్రమంలో నాయుడుపేట జై భీమ్ ఆర్మీ నాయకులు. ప్రసన్న, అశోక్, నవీన్, తదితరులు పాల్గొన్నారు....



# సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలి





## వ్యాధి నిరోధక టీకాలు ప్రతిబిడ్డకూ వేయాలి

## అంటువ్యాధుల పట్లఅప్రమత్తంగా ఉండాలి


## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**పలమనేరు జూలై 16,(పెన్ పవర్):**
సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉంటూ, వ్యాధినిరోధక టీకాలను ప్రతి బిడ్డకూ వేయాలని చిత్తూరుజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. మంగళవారం గంగవరం మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
ఆరోగ్యకేంద్రం పరిసరాలను గమనించ కొన్ని సూచనలు, సలహాలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు అన్నిరకాల ఆరోగ్యపరీక్షలు నిర్వహించి,ప్రమాదకర స్థాయిలో ఉన్న గర్భిణీలపట్ల ప్రత్యేక శ్రద్ధచూపాలన్నారు.
అంగన్వాడీలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని గర్భిణీలు ఉపయోగించే విధంగా అన్నిరకాలుగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాల్లో మలేరియా,డెంగీ తదితర అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.
ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు అన్నిరకాల మందుల నిల్వలు ఉండేలా జాగ్రత్తపడాలన్నారు.
ఆరోగ్యకేంద్రం పరిధిలో మొత్తం 109మంది పిల్లలు జనించారని, ఆ పిల్లలందరికీ రెండు సంవత్సరాలు పూర్తిగా వ్యాధి నిరోధకటీకాలు వేయించాలని,అందుకు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఇందులో వైద్యులు శ్రీనివాసులు, లహరి,హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**కేజీబీవీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం:కలెక్టర్**

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాల ప్రహరీ మరియు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్.ఓ.రోహిణి కి సూచించారు. విద్యార్థులకు సరైన సమయంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని,అవి అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అంటువ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని,చదువు ల పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.ఇందులో ఎమ్.ఈ.ఓ.లు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయంలో వెలుగుచూస్తున్న టెండర్ల అక్రమాలు...!



**-గత ప్రభుత్వ అధికారంలో ఇష్టారాజ్యంగా దోపిడీ**

**-నాయకుడు చెప్పిందే వేదం..**

**-ఆలయ టెండర్లలో దోపిడీ**

**-నాడు లక్షలు నేడు వేలకే.**

**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 16.**ఆయన గారి ఆదేశాలే అధికారులకి శిరోధారం... ఆయన నోటిమాటే అధికారిక ఉత్తర్వు.. గడిచిన ఐదేళ్లు ఆయన గారు ఆడినట్టే అధికారులు ఆడారు.. కోట్లాది రూపాయల ఆలయ నిధులు హారతి కర్పూరంలా కరగబెట్టేసారు..నేడు ఒక్కో లెక్క తీస్తుంటే ఆమ్మో ఇంత బరితెగింపా అని నాయకులు ముక్కున వేలేసుకొనే పరిస్థితి. ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపది సమేత ధర్మరాజుల ఉత్సవాల సమయంలో విద్యుత్ లైటింగ్ కు అధికారులు టెండర్లు పిలిచారు.. అయితే గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా టెండర్లు వేయటం చూసి అధికారులే ఆశ్చర్య పోయే పరిస్థితి నెలకొంది. ఎన్నడూ లేని విధంగా టెండరుదారులు అతి తక్కువ ధరకే దక్కించుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో 2022లో 1.59 లక్షలకి అయ్యగారి అనుచరులకు టెండర్ కట్టబెట్టగా.. 2023లో ఏకంగా రూ 2లక్షలకి ఇచ్చేసారు.. అయితే ప్రభుత్వం మారడం బొజ్జల పరిపాలన రావటంతో ఆలయ టెండర్ల విషయంలో ఎలాంటి విమర్శలు.. అవినీతి అక్రమాలు లేకుండా.. నిర్వహణ ఉండాలని ఆయన అధికారులకి ఆదేశాలు జారీచేశారు.. దీంతో ఒక్క విద్యుత్ దీపాలంకరణ టెండర్ ను కేవలం 59 వేలకే దక్కించుకున్నారు.. ధర్మ రాజా స్వామి ఆలయానికి సంబంధించి ఒక్క విద్యుత్ దీపాలంకరణ విషయంలోనే ఇలా ఉంటే ఇక ఆలయంలో ఐదేళ్లలో జరిగిన కోట్ల రూపాయల టెండర్లు ఏ విధంగా జరిగాయో అర్థం చేసుకోవచ్చు.. సుమారు వంద కోట్లకు పైగా నిధులు ఖర్చుపెట్టినట్టు అధికారుల లెక్కలే చెప్పకనే చెపుతున్నాయి.. ఒక్క శివరాత్రి మహాశివరాత్రి ఉత్సవాల్లో 5కోట్ల నిధులు కేటాయింపులు జరుగుతాయి.. వీటిలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. వీటిలో సింహభాగం అయ్యగారి ఆదేశాల్లో భాగంగానే జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి.. ఐదేళ్లలో ఆయన అనుచరులు తప్ప బయట వాళ్ళు కనీసం టెండరు కూడా వేసేందుకు ముందుకు రాలేదంటే ఎంత బరితెంపు వ్యవహారం నడిపించారో అర్థం చేసుకోవచ్చు.. ఈ టెండర్ అక్రమాల్లో పెద్దనాయకుడే అంతా పెద్దగా ఉంది వ్యవహారాన్ని నడిపించారని ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలో జరిగినా మొత్తం టెండర్లు, పనులపైనా జూడిషియల్ విచారణ చేసి సహకరించిన ఆలయ అధికారులు, అక్రమాలకు పాల్పడిన నాయకులపైనా క్రిమినల్ కేసులు పెట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోటరీ క్లబ్ సభ్యుల దాతృత్వం.



**పెన్ పవర్ - శ్రీకాళహస్తి:జూలై 16:**శ్రీకాళహస్తి భరద్వాజ సదన్ లో ఉన్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శైలజ ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు, వారికి కావలసిన మెడిసిన్ ఉచితంగా అందజేశారు ,ఈ కార్యక్రమానికి బిజెపి
శ్రీకాళహస్తి సీనియర్ నాయకురాలు కంద్రిగ ఉమా పాల్గొని వృద్ధులకు ,దుప్పట్లు, పండ్లు, మెడిసిన్ వారికి అందజేశారు,
కంద్రిగ ఉమా, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శైలజ సంయుక్తంగా మాట్లాడుతూ రానున్న శీతాకాలం దృష్ట్యా వృద్ధులకు శీతల గాలుల నుంచి చలి ఎక్కువగా వీస్తుండడంతో వారికి దుప్పట్లు అవసరపడతాయని శ్రీకాళహస్తిలోని భరద్వాజ సదన్ నందు ఉన్న అనాధ ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులకు దుప్పట్లు ,పండ్లు, జాకెట్ గుడ్డలు ,మెడిసిన్ అందజేశామని, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుందని, సేవే లక్ష్యంగా రోటరీ క్లబ్ ముందుకు నడుస్తుందని, ఇక తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరంగా చేస్తుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంద్రిగ ఉమా, ప్రమీలమ్మ శైలజ, డాక్టర్ వెంకటరమణ, చీరాల సిల్క్ నాగేశ్వరరావు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఆఫీసర్ లకు ఎన్నికల భత్యం చెల్లించాలి



-4లో

# జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలి

● ఎంవిఐ దామోదర నాయుడు



**పెన్ పవర్ - శ్రీకాళహస్తి:జూలై 16:**వాహనదారులు తగు జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలని శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర నాయుడు అన్నారు, నిర్లక్ష్యం కారణంగా ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వ్యక్తులు మద్యం సేవించి, సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని తెలిపారు. నిర్లక్ష్యం కారణంగానే ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాగ్రత్తలు పాటిస్తే సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు, ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,హెల్మెట్ కూడా సరైన పద్ధతులో ధరించాలని, లేనిపక్షంలో ఎక్కడైనా ప్రమాదం జరిగితే హెల్మెట్ పక్కకు పడిపోతుందని, తద్వారా ప్రాణ రక్షణ ఉండదని, హెల్మెట్ ద్విచక్ర వాహనదారులు సరైన పద్ధతులలో ధరించాలని కోరారు, కారు నడిపే వ్యక్తులు మరియు అందులో ప్రయాణించే ప్రయాణికులు సీట్ బెల్టు ధరించి ప్రయాణించాలని ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదం జరిగితే ,వెంటనే ఆ కారులో ఉన్న గ్యాస్ బ్యాగులు రిలీజ్ అయి ప్రమాదాన్ని అరికడతాయని అన్నారు,తప్పనిసరిగా కారు నడిపేవారు అందులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలని కోరారు ,ఆటో డ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ ఆటో ఆపడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడతాయని, వెనుక వచ్చే వాహనాలు గుద్దుకోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని,ఆటో నడిపే డ్రైవర్లు తాము ఆటో ఆపేటప్పుడు రోడ్డు పక్కన ఆపి ప్రయాణికులు ఎక్కించుకోవలసిందిగా, అదేవిధంగా మలుపులు తిరిగేటప్పుడు తగు జాగ్రత్త తీసుకొని మలుపులు తిప్పితే ఎటువంటి ప్రమాదాలు జరగవని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపితే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, ప్రతి ఒక్క వాహనదారులు తగు జాగ్రత్తతో వారి వాహనాలు నడిపి సురక్షితంగా వారి గమ్యాన్ని చేరాలని కోరారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం





**ఆత్రేయపురం పెన్ పవన్ జూలై 16:** ర్యాలి గ్రామంలో మ్యాజిక్ హౌస్ వద్ద అనూస్ స్వచ్ఛంద సంస్థ రాజమండ్రి గౌతమి నేత్రాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా కొత్తపేట నేత్రాలయ ప్రాథమిక కంటి ఆసుపత్రి వైద్యులు కె.వీరబాబు మాట్లాడుతూ సుమారు 100 మందికి కంప్యూటర్ పై ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించుటకు ఏర్పాటు చేసామన్నారు. కార్యక్రమంలో అనూస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మోహిత్ సభ్యులు శ్యామ్, అన్నపూర్ణ, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు

## వాడపల్లి చందన వెంకన్నకు విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 16:** వాడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. మంగళవారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు వివరాలను అందించారు.
బిక్కవోలు వాసం శెట్టి ఆనందరావు,వారి కుటుంబ సభ్యులు 1,00,000 రూపాయలు కొత్త తుంగపాడు గ్రామానికి చెందిన దొడ్డ వెంకట లక్ష్మి 12,116 రూపాయలు అందజేశారు వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలు తో ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఉప కమిషనర్ బి. కిషోర్ కుమార్ ఆ చందన వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేశారు

## సిపిఎస్-జిపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- యుటిఎఫ్ డిమాండ్



**కూనవరం,పెన్ పవర్,జూలై16.** జీవో నెంబర్ 54ను రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఏ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి కన్నారావు ఆధ్వర్యంలో జగ్గవరం క్రాస్ రోడ్డు వద్ద జీవో నెంబర్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయగల్గిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్(గ్యారంటీ పెన్షన్ స్కీమ్) చట్టాన్ని ఎందుకు రద్దు చేయలేదని అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన జిపిఎస్ ను కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం ఈ నెల 12న విడుదల చేసిన గెజిట్ జీవో నెంబర్ 54ను వెంటనే వెనక్కి తీసుకోవాలని,సిపిఎస్,జిపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. గత 20 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు జరుగుతున్న దీనిపై ప్రభుత్వాలు సరైన నిర్ణయాలు తీసుకోకపోగా రకరకాల జీవోలతో ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సీత,యశోద,కుమారి,ప్రమీల, గౌతమి,రవి,ఆనంద్,మహేష్, సుబ్బారావు,మహాతి తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఆఫీసర్ లకు ఎన్నికల భత్యం చెల్లించాలి

- ఏపీఎన్జీజీఓ సంఘం వినతి



**పలమనేరు జూలై 16,(పెన్ పవర్):** నియోజక వర్గంలో ఓటర్ల జాబితా తయారీ కోసం కీలక విధులు నిర్వహించిన బూత్ లెవల్ అధికారులకు గత రెండు సంవత్సరాలుగా ఎన్నికల భత్యం చెల్లించలేదని, అంతేకాక ఎన్నికల విధులు నిర్వహించిన భత్యం కూడా ఇప్పటికీ 3నెలలు కావస్తున్నా చెల్లించనందువల్ల ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను పలమనేరు రెవిన్యూ డివిజనల్ అధికారి మనోజ్ రెడ్డి కి పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు కె.ఆనందబాబు మాట్లాడుతూ.. బూత్ లెవల్ అధికారులు, ఏఎన్ఎం,ఆశా ఉద్యోగులు,ఎన్నికల విధుల్లో పాల్గొన్న వివిధ శాఖల వివిధ హోదాల సిబ్బందికి చెల్లించాల్సిన ఎన్నికల భత్యాలను వెంటనే చెల్లించాలని ఆర్డీఓను కోరినట్లు ఆయన తెలిపారు. ప్రక్క నియోజక వర్గాలలో ఈవర్గాల ఉద్యోగులకు ఎన్నికల భత్యాలను ఇప్పటికే చెల్లించిన అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఎన్నికల నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు,విడుదలైన వెంటనే మంజూరు చేయనున్నట్లు ఆర్డీఓ ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీజీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, గ్రామవార్డు సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షుడు రమణ,గంగవరం అధ్యక్షుడు దామోదర్ నాయుడు,వి.కోట అధ్యక్షుడు వెంకటా చలపతి నాయక్ మరియు పెద్దఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

## కూనవరం పీ హెచ్ సీ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.



**కూనవరం,పెన్ పవర్,జూలై 16.** మండల కేంద్రంలో రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు ఆరోగ్య కేంద్రానికి బడ్జెట్ కేటాయించాలని మరియు ఇతర సౌకర్యాలను కల్పించాలని ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు,డి సర్వేశ్వరరావు, డిప్యూటి డీఎంఅండ్ హెచ్ వో డా పుల్లయ్య కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ కూనవరం పీ.హెచ్.సీ లో ఇద్దరు వైద్యాధికారులు ఉన్నప్పటికీ సిబ్బందిని నియమించకపోవడంతో రోగులకు వైద్య సేవలు అందించలేకపోతున్నారని తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని బడ్జెట్ లేకపోవడం వలన మెడిసిన్ కి ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ఆన్లైన్ లో ఈ- ఔషధి పోర్టల్ లేక అనేక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.

## హిందూ సంఘటితమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 16 :** జగ్గంపేట విష్ణాలయంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవం జరిగింది. ఈ గురుపూజోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులుగా ఉన్న మనందరం ఒకే వేదిక పైకి వచ్చి హిందూ మతాన్ని బలపరచాలన్నారు. అదేవిధంగా హిందువులందరూ సమాజ సేవలో పాల్గొంటూ హిందూ పరిరక్షణకు నడుం బిగించాలని కోరారు. గోవద నిషేధించాలని దీనిమీద మరింత పోరాడాలని పేర్కొన్నారు. గోదావరి విభాగం వ్యవస్థాపకులు రామచంద్రరావు మాట్లాడుతూ సమాజ సేవకు మన అభిరుచిని బట్టి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శివయ్య, కాబోలు స్వామి సీతారాం, జనసేన నాయకులు మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ, సూరపరెడ్డి నరేష్, రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, వీరభద్ర జట్ల, తుమ్మల పనేంద్ర, తుమ్మల స్వామి, మండపాక శ్రీరామ్, గోకేడ ప్రసాద్, కాయల మణికంఠ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన కలెక్టర్.



**అమలాపురం , పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 16:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మంగళవారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి గంధం సునీత వారిని రాజమహేంద్రవరం జిల్లా కోర్టు కార్యాల యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ నందు మర్యాద పూర్వ కంగా కలిశారు

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి.




**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 16.** 20వ తేదీ రామచంద్రపురం వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లో నిర్వహించనున్న మెగా జాబ్ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు వివిధ కంపెనీ లకు సంబంధించి పోస్టులు వివరా లను తెలుపుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 30 కంపెనీలు హెచ్ఆర్ ప్రతినిధులు ఈ యొక్క జాబ్ మేళాకు హాజరైన వారిలో తమ తమ సంస్థలకు అనువైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని కావున నిరుద్యోగ యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడి జీవించాలని ఆయన సూచించారు. నిరుద్యోగ యువత మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎటువంటి రుసుములు ఈ జాబ్ మేళాలో చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు నేరుగా వెబ్సైట్లో తమ పేర్లు నమోదు చేసుకుని విద్యార్హత ధ్రువపత్రాలతో జాబ్ మేళాకు హాజరై అర్హతలకు తగ్గట్టుగా మంచి ఉద్యోగ అవకా శాలను చేజిక్కించుకోవాలని ఆయన తెలిపారు. వికాస పథక సంచాలకులు కే లచ్చారావు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖా మాత్యులు వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు ఈ జాబ్ మేళాను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంద న్నారు. నిరుద్యోగ యువత అందరూ ఉదయం 9 గంటలకే తమతమ పేర్లు ఆన్లైను మరియు ఆఫ్లైన్లో నమోదు చేసుకుని అవకాశం ఉన్నదని, సుమారు 1859 ఖాళీలను భర్తీ చేసేందుకు వీలుగా ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు ఈ మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా మేనేజర్ జి రమేష్, కాకినాడ జిల్లా వికాస మేనేజర్ కే శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీస్థల యజమానులకు నోటీసులు

- పరిశుభ్రం చేయకపోతే చర్యలు
- కమిషనర్ జే.వెంకటరావు



**కాకినాడ.పెన్ పవర్ జులై 16 :** అపరిశుభ్రతకు,దోమల తీవ్రతకు కారణమవుతున్న ఖాళీ స్థలాల్లో నిలవ నీటిని వెంటనే తొలగించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు స్థల యజమానులను కోరారు. ఇందుకు సంబంధించి కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని సుమారు 160 మంది స్థల యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. మంగళవారం ఆయన కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో జరుగుతున్న పూడికతీత పనులను పర్యవేక్షించారు. అక్కడి పనులు ప్రగతిని పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం జగన్నాథపురం రణదీప్ నగర్ ప్రాంతంలోని మేజర్ డ్రైన్ ని కూడా సందర్శించారు. అక్కడ గుర్రపుడెక్క పేరుకు పోవడానికి గుర్తించారు. తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న తూరంగి గ్రామ పరిధిలోని ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలవ ఉండడానికి గుర్తించారు. ఈ విషయాన్ని జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి పరిశుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాలను నిరుపయోగంగా,నిర్లక్ష్యంగా వదిలిపెట్టడంవల్ల పిచ్చి మొక్కలు పెరిగి,డంపింగ్ యార్డుల్లా తయారై, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి భంగకరంగా మారుతున్నాఎన్నారు. ఈ విషయమై సిబ్బంది ప్రత్యేక ఫోకస్ పెట్టి ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. అలాగే పూడికతీత పనులు పూర్తయిన అనంతరం అక్కడి వ్యర్థాలను కూడా తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎం హెచ్ ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథలాన్ క్రీడలు



**కాకినాడ.పెన్ పవర్ జులై 16 :** కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో జరుగుతున్న 8వ రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథలాన్ ట్రయాథలాన్ , బయాథలాన్ ఛాంపియన్షిప్- 2024 పోటీలలో భాగంగా మంగళవారం ట్రయాథలాన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోడరన్ పెంటాథలాన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.చప్పిడి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ శ్రీనివాసరావు ,అసోసియేషన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ ,డీఎస్ఏ కోచ్ అప్పల నాయుడు అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు జగన్,శ్రీహరి, బి.ప్రసాద్ పిడిలు, వనుం ఉపేంద్రనాథ్,గాలి రవికృష్ణ, చంద్రశేఖర్,కరుణ,సూర్య పాల్, రాయపురెడ్డి బాబి, డి.ప్రసన్నకుమార్,రాష్ట్రంలోని 10 జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# డిపిల్ పివో ఆకస్మిక తనిఖీ

**పోడూరు, పెన్ పవర్, జులై-16:** పోడూరు మండలం పెనుమదం సచివాలయాన్ని డీఎల్పీవో యుఎస్ఎస్. శ్రీనివాస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన అరగంట సేపు దస్త్రాలు సక్రమంగా ఉన్నాయోలేదో క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల్లో అలక్ష్యం ఉండరాదన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందేలా %×% చూడాలని సూచించారు.. పరిశుభ్రతపై ప్రజలకు చైతన్యం కల్పించాలన్నారు. దస్త్రాల్లో లోటుపాట్లు లేకుండా ఎప్పటికప్పుడు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి తానేటి బాబూరావు, పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.